క్లుప్తంగా

రూ. 2,51,116 విరాళం



కొత్తకోట: పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న హరిహర పుత్ర ధర్మశాస్త అయ్యప్ప క్షేత్రం నిర్మాణానికి అమడబాకుల మాజీ సర్పంచ్ గజ్జల అనురాధ శ్యామ్‌సుందర్‌గౌడ్ దంపతులు, వారి కుమారులు గజ్జల కేశవసాయి కృష్ణగౌడ్, డాక్టర్ శరత్‌చంద్ర గౌడ్ రూ. 2,51,116లు విరాళంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ గురుస్వామి, ధూపం నాగరాజు, బలిజ లింగేశ్వర్, విశ్వనాథం గంగాధర్, వేముల సుధాకర్‌రెడ్డి, నరేష్ సాగర్, కట్ట శ్రీనివాసులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

వడదెబ్బ నివారణపై అవగాహన



పాన్‌గల్: మండలంలోని కేతేపల్లిలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం వడదెబ్బ నివారణపై అవగాహన కల్పించి, ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలుల కారణంగా వచ్చే వడదెబ్బకు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకం కావచ్చన్నారు. వడదెబ్బ బారిన పడిన వారు నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు శ్రీలక్ష్మి, రాంచందర్, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేడ్కర్, పూలేకు ఘన నివాళి



వనపర్తి రూరల్: డా.బీఆర్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావ్‌పూలే జయంతిని పురస్కరించుకొని శ్రీరంగాపురం మండలంలోని తాటిపాముల ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం హెచ్ఎం రామచంద్రయ్య ఉపాధ్యాయుడు రాయినిపల్లి శ్రీనివాసులు మట్టితో తయారు చేసిన డా.బీఆర్ అంబేడ్కర్, మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్‌రెడ్డి, తిమ్మప్ప, శ్రావణ్‌కుమార్, అరుణకుమారి, నరసింహ పాల్గొన్నారు.

మొక్కలు సంరక్షించాలి



వనపర్తి రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగాం కోఆర్డినేటర్ ధాంసింగ్ సూచించారు. శనివారం మండలంలోని చందాపూర్‌లో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 3, 4 వలంటీర్లు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సహాయ కోఆర్డినేటర్ వెంకటస్వామి, కార్యదర్శి రాజేష్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి



ఆత్మకూర్: మున్సిపాలిటీలోని పదో వార్డులో ఐదు రోజులుగా నీటి సరఫరా చేపట్టకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా ప్రజలు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కమిషనర్ శశిధర్ మాట్లాడుతు 20 గంటల్లోగా బోరుకు మరమ్మతు చేయిస్తామని, అప్పటి వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు.

ప్రతి విద్యార్థిపై దృష్టి

పాన్‌గల్: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ ప్రతి విద్యార్థిపై దృష్టి సారించి వారి సామర్థ్యాల పెంపే లక్ష్యంగా బోధన చేయాలని ఎంఈఓ శ్రీనివాసులు ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలోని శాగాపూర్, కదిరెపాడు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం, విద్యార్థుల సామర్థ్యాలు, ఎస్ఏ-2 పరీక్షల నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్పీ గోవింద్‌నాయక్, కంప్యూటర్ ఆపరేటర్ మూర్తి, హెచ్ఎం పాల్గొన్నారు.





పామిరెడ్డిపల్లిలో..



మద్దూరులో జల్ది ఊరేగింపు



ధన్వాడలో..



మాగనూర్‌లో..

భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర



మక్తల్‌లో శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

సాక్షి, నెట్‌వర్క్: హనుమాన్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వనపర్తి, నారాయణపేట జిల్లాల వ్యాప్తంగా హనుమాన్ ఆలయాల్లో భక్తులు, బజరంగ్‌దళ్, హిందూవాహిని, ఆర్ఎస్ఎస్, వివేకానంద యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యువకులు, పెద్దలు డీజేలు ఏర్పాటు చేసి నృత్యాలు చేస్తూ హనుమాన్ విగ్రహాలు, చిత్రపటాలతో ర్యాలీలు తీశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశారు.

- మక్తల్ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్న రథం లాగారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, లక్ష్మారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, నర్సింహగౌడ్, గణేష్‌కుమార్, శ్రీనివాస్‌గుప్తా, భీంరెడ్డి, శివానందస్వామి, కర్నిస్వామి తదితరులు పాల్గొన్నారు. సీఐ రాంలాల్, ఎస్ఐ భాగ్యలక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.
- నారాయణపేట పట్టణంలోని అశోక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదవితరణ చేపట్టారు. మూల హనుమాన్, గోడుగుగేరి హనుమాన్, పళ్ల హనుమాన్ ఆలయంలో స్వామివారికి పూజలు, భజనలు నిర్వహించారు.
- ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయాలతో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.
- నర్వ మండల కేంద్రంతో పాటు పెద్దకడ్మూర్, లంకాల్, యాంకి, పాథర్చేడ్, రాయికోడ్, ఉందేకోడ్, బెక్కర్‌పల్లి, రాంపూర్ గ్రామాల్లో ఆంజనేయ స్వామి ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆంజనేయస్వామి చిత్రపటంతో శోభయాత్ర, రాత్రికి అఖండ భజన చేపట్టారు.
- కోస్గి పట్టణంలోని పురవీధుల్లో భక్తులు హనుమాన్ విగ్రహంతో శోభయాత్ర చేపట్టారు.
- మాగనూర్ మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహ స్వామి ఆలయం నుంచి పురవీధుల గుండా హనుమాన్ దేవాలయం వరకు హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు.
- మద్దూరు మండల కేంద్రంతో పాటు భీంపూర్, రెనివట్ల, పెదిరిపాడ్, దోరెపల్లి, చింతల్‌దిన్నె, తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. మద్దూర్‌లో భక్తులకు అన్నదానం చేశారు.
- ధన్వాడ మండల కేంద్రంలోని కంచుకోట హనుమాన్ ఆలయంలో మాజీ ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్ దంపతులు, మారుతీనగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఆకుల పూజ నిర్వహించారు. ఆలుమిది ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు. బురుజుగడ్డలో ఆంజనేయ స్వామి శోభయాత్ర ఘనంగా నిర్వహించారు.
- గోపాల్‌పేట మండల కేంద్రంలో హిందూ వాహిని యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం చెన్నకేశవస్వామి ఆలయం హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు.
- అమరచింత మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతిని నిర్వహించారు. పట్టణంలోని ఆంజనేయ ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం హనుమాన్ శోభయాత్ర నిర్వహించారు.
- నారాయణపేట జిల్లా కేంద్రంలోని గొడుగు గేరి అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజారి శివానంద్ స్వామివారి మూల విరాట్‌కు చందన అభిషేకం, విశేష పుష్పాలంకరణ, తమలపాకు పూజ, మహా నైవేద్యం, మహా మంగళ హారతి, తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఆ వీధికి చెందిన కుంటిమారి సాయమ్మ అభయాంజనేయ స్వామికి కిలో వెండిని సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.
- దామరగిద్ద మండలంలోని విఠలాపూర్‌లో ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. మొదటి స్థానంలో చాకలి అయ్యప్ప ఎద్దులు నిలవగా, ద్వితీయ స్థానాన్ని కానగడ్డ రాములు ఎద్దులు, తృతీయ స్థానాన్ని మాణిక్యప్ప ఎద్దులు సాధించాయి. దామరగిద్ద ఎస్సీ కాలనీలో హనుమాన్ ఆలయానికి నూతన గోపురం ప్రతిష్ఠించారు.
- ఖిల్లాఘనపురం మండల కేంద్రంలో హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో బెస్తగేరి ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం చేసిన అనంతరం హనుమాన్, శ్రీరాముని విగ్రహాలను వాహనాలపై అలంకరించి ఊరేగింపు చేశారు.



వనపర్తిలో..



గోపాల్‌పేటలో..



కోస్గిలో..



నారాయణపేట గొడుగు గేరిలో..



విఠలాపూర్‌లో బండలాగుడు పోటీలు



మరికల్‌లో..



ఖిల్లాఘనపురంలో..



అశోక్‌నగర్‌లో స్వామివారి పల్లకీసేవా

బాలాంజనేయస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న భక్తులు

వనపర్తిటౌన్: పట్టణంలోని మర్రిచెట్టు బాలాంజనేయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలను శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో బ్రహ్మశ్రీ జోషి గోపాలశర్మ నేతృత్వంలో నిర్వహించారు. శ్రీ మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచన రక్షాబంధన, యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, ఋత్విగ్వరణం, దీక్ష ధారణ, సర్వతోభద్రమండలం, యోగిని మండలం, వాస్తు మండల, క్షేత్రపాలన, నవగ్రహ మండల దేవతా ఆవాహనం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ, జలాధివాసం, మంగళ హారతి, స్వస్తి తదితర పూజలు చేశారు. మూడు రోజులుగా కొనసాగుతున్న పూర్ణాహుతి క్రతువును పూర్తి చేశారు. భక్తులు చేసిన శ్రీరామ నామస్మరణ నినాదాల మధ్య భారీ క్రేన్ల సహాయంతో ధ్వజస్తంభం ప్రతిష్ఠించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

కొత్తకోట రూరల్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పెద్దమందడి మండలంలోని వెల్టూరు, చిలకటోనిపల్లి గ్రామాల్లో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రయ్య, పెద్ద కుర్మన్న, వెంకటయ్య, సత్తన్న, యాదయ్య, విక్రమ్‌రెడ్డి, రాములు, బొడ్డన్న, అనంతరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వివేక్‌సాగర్, కావలి రాజు, వడ్డె శేఖర్, డీలర్ శ్రీనివాస్, శేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, ఐకెపి సిబ్బంది డీపీఎం అరుణ, ఏపీఎం నాగమణి, సీసీ రాణి, విజయలక్ష్మి అనిత తదితరులు ఉన్నారు.

రూ. 3లక్షల ఎల్‌ఓసీ అందజేత

మదనాపురం: మండలంలోని అజ్జకొల్లుకు చెందిన కుర్వ భారతయ్య హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన వ్యాధితో చికిత్స పొందుతున్నారు. దీంతో బాధితుడికి సీఎం సహాయనిధి నుంచి విడుదలయిన రూ.4 లక్షల ఎల్‌ఓసీ అందజేశారు. ఆపరేషన్‌కు ఆ డబ్బులు సరిపోకపోవడంతో రెండో విడతగా రూ.3 లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సహకారంతో శనివారం మార్కెట్ వైస్ చైర్మెన్ ప్రశాంత్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతిరెడ్డి చేతుల మీదుగా అందజేసారు. కార్యక్రమంలో కావలి సాయిబాబా, సత్యం, ఎం రాజారెడ్డి కురువ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ 'గావ్ చలో బస్తీ చలో'

మరికల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు బీజేపీ చేపట్టిన గావ్ చలో బస్తీ చలో అనే కార్యక్రమంలో భాగంగా శనివారం మండల నాయకులు పల్లెలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పల్లెల అభివృద్ధికి, పేదలకు కావాల్సిన సంక్షేమ పథకాల పేర్లను మార్చుకొని రాష్ట్ర ప్రభుత్వం తాము ఇచ్చామని చెప్పుకుంటుందని ఎద్దేవా చేశారు. అనంతరం పాఠశాల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. కార్యక్రమంలో కంచె శ్రీను, రమేష్, రాజేష్, శివ, శ్రీరామ్, మహేందర్ శెట్టి, నిఖిల్, చెన్నయ్య పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు మరువలేనివి

మాగనూర్: మండల కేంద్రంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆయన చిత్రపటం వద్ద నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ్‌శేఖర్‌గౌడ్, నల్లె నర్సప్ప, తిమ్మప్ప, సోమప్పగౌడ్, సిద్ధప్పగౌడ్, హన్మంతు, కృష్ణయ్య, కాళప్పచారి, సురేష్, అశోక్, చంద్రశేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బీరువా వితరణ

ధన్వాడ: మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలకు మాజీ ఎంపీటీసీ సుధీర్‌కుమార్‌రావు బీరువాను శనివారం పాఠశాల హెచ్ఎంకు అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్‌కు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మల్లేష్‌గౌడ్, వడ్ల శాంతికుమార్, నాసర్, ఇర్ఫాన్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో వార్షికోత్సవం



అమడబాకుల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, అంగన్‌వాడీ టీచర్లు

కొత్తకోట రూరల్: మండలంలోని అమడబాకుల అంగన్‌వాడీ కేంద్రం 3లో శనివారం చిన్నారులతో కలిసి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు ఘనంగా వార్షికోత్సవ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన డ్యాన్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, సునీత తదితరులు ఉన్నారు.

వీపనగండ్ల: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషక పదార్థాలను పొందేందుకు అర్హులైన లబ్ధిదారులు తమ పేర్లను ఆన్‌లైన్‌లో ఇంటి వద్దనే నమోదు చేసుకునే విధానాన్ని శనివారం అంగన్‌వాడీ టీచర్లు మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుగుణబాయి, మహేశ్వరి, సువర్ణ, కమల, ఎల్లమ్మ, కృష్ణమ్మ, పారిజాత, చంద్రకళ, మాధవి, బలుసలక్ష్మి పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి



మరికల్: అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర రైతు సంఘం నాయకులు గోపాల్ అన్నారు. మండలంలో రెండు రోజుల క్రితం ఈదురు గాలులతో కూడిన వర్షాలకు ఎక్లాస్‌పూర్, కన్మనూర్, జిన్నారం, చిత్తనూర్ గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయారని వాపోయారు. కానీ ఇప్పటి వరకు రైతులకు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

మహిళల సంక్షేమమే లక్ష్యం

కోస్గిరూరల్: చదువు మధ్యలో ఆపేసి, ఆర్థికంగా వెనకబడిన మహిళలకు చేయూత అందించేందుకు ఆపరేషన్ మెర్సి ఇండియా ఫౌండేషన్ కృషి చేస్తుందని సంస్థ కోఆర్డినేటర్ నారాయణ అన్నారు. శనివారం పట్టణంలో పలువురు అధికారులు కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 10 కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించగా.. టైలరింగ్, బ్యూటీషియన్, ల్యాబ్ టెక్నీషియన్, మొదలైన వాటికి శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఈశ్వరమ్మ, రేణుక, శారద, మొగులమ్మ, సులోచన, లక్ష్మి ఉన్నారు.

దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

గోపాల్‌పేట: మండలంలోని ఏదుట్లలో దస్తగిరి స్వామి దర్గా వద్ద ఎనిమిదో గంధ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి గోపాల్‌పేట మండల ఇన్‌చార్జ్ సత్యశీలారెడ్డి, అతడి కుమారుడు శాంతన్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో దర్గా అభివృద్ధికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ద్వారా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మెడికల్ రాజు, ఉప్పరి విష్ణు, మల్లయ్య, పెద్దరాములు, వడ్డెమాన్‌రాజు, సంతు, సలేష్ ఉన్నారు.

క్రీడల్లో రాణించాలి



కొత్తకోట రూరల్: హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో ఈ నెల 13న నిర్వహించే రాష్ట్రస్థాయి రగ్బీ జట్టులో పాల్గొనేందుకు తెలంగాణ కింగ్‌డమ్ రగ్బీ క్లబ్ నుంచి జిల్లా పురుషుల సీనియర్ విభాగం క్రీడాకారులు బయలుదేరారని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మన్నె మన్నెపురెడ్డి, ఎండీ హఫీజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు శేషాద్రి దాల్ ఇండస్ట్రీస్ వారు టీషర్ట్స్ అందించారు. కార్యక్రమంలో క్రీడాకారులు హఫీజ్, ఆరీఫ్, ప్రకాష్, నవీన్, ప్రవీణ్, చరణ్, శివ, తిరుపతి, ఈశ్వర్, బీరయ్య, మొహిద్దీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వనజీవి రామయ్యకు నివాళి



కోస్గి రూరల్: హరిత ప్రపంచం కోసం నిరంతరం శ్రమిస్తూ దివంగతుడైన వన జీవి రామయ్యకు యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో హ రిత నివాళులర్పించారు. మండలంలోని మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు మొక్కలు నాటి తమ బాధ్యతలను గుర్తుచేశారు. హరితదళ సమన్వయ కర్త వార్ల మల్లేశం మాట్లాడుతూ కోటికి పైగా మొక్కలు నాటి ప్రకృతి ప్రేమికుడుగా గుర్తింపు పొంది పద్మశ్రీ పురస్కారం పొందారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

కోస్గి రూరల్: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. రూ.2 కోట్లతో మండలంలోని ముంగిమళ్ల నుంచి పిట్టలవారి బావి వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు.

కనులపండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



పగిడిమారిలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆరేపల్లిలో..



కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో..

ఆత్మకూర్: మండలంలోని ఆరేపల్లిలో వెలసిన లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం, దేవాలయం ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి రంగాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు గణపతిపూజ, స్వస్తివాచనం, పంచగవ్య మేళన, ప్రక్షోణవానములు, రక్షాబంధనం, ఆచర్యాది రుత్విగ్వరణం, హవానం, బలి, పూర్ణాహుతి, రథోత్సవం నిర్వహించారు. అలాగే ఆదివారం స్వామివారికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, సహస్రనామార్చన, మహానివేదన హారతి, తీర్థప్రసాద వినియోగం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనసూయమ్మ, కోటేష్, యుగేంధర్‌రెడ్డి, మనోహర్, నరేష్, నారాయణ, దేవేంద్రం, లక్ష్మణ్, బాలస్వామి, భక్తులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు

బండలాగుడు పోటీలను మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. బండలాగుడు పోటీల్లో 20 జతల ఎద్దుల జతలు తలపడ్డాయి. విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గాయత్రి, శ్రీధర్‌గౌడ్, బంగారు శ్రీనివాసులు, విరేశలింగం, నాయకులు రవికుమార్‌యాదవ్, తిరుపతయ్య, రియాజ్‌అలీ, నర్సింహులుగౌడ్, మండ్లరామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

శివపార్వతుల..

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి శివారులో గల దత్తకోటిలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం చైత్ర పౌర్ణమి సందర్భంగా ఆదిదంపతులైన శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివపార్వతులకు అర్చకులు తలంబ్రాలు పోయగా ఆడపడుచులు అమ్మవారికి వడి బియ్యం పోశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నదానం చేశారు.

సీతారాముల..

ఊట్కూరు: మండలంలోని పగిడిమారి మారుతి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సీతారాముల కల్యాణం, సాయంత్రం రథోత్సవాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, బాలకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఊట్కూరులో మేన్ బజార్ ఆంజనేయస్వామి ఆలయం, గోశాల ఆంజనేయస్వామి ఆలయాల వద్ద అన్నదానం చేశారు. దంతన్‌పల్లి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద రథోత్సవాన్ని కనులపండుగగా చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్, బసవరాజుగౌడ్, నందు నామాజీ, సత్యనారాయణరెడ్డి, శ్యాంసుందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.